వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జనవరి 6, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

గడిచిన 8 ఏండ్లలో పట్టణాభివృద్ధికి

16,000 కోట్లు

- 8 ఏండ్లలో ఖర్చు చేసిన రాష్ట్రం
- పల్లెలు, పట్టణాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించాం
- రాష్ట్రానికి అవార్డులు ఇవ్వక తప్పని పరిస్థితి కేంద్రానిది
- ఇక్కడి అభివృద్ధి తెలియాలంటే ఇతర రాష్ట్రాలకు వెళ్లిరావాలి
- ఫిబ్రవరి 24న పట్టణ ప్రగతిపై రాష్ట్రస్థాయి పురస్కారాలు
- పట్టణప్రగతిపై వర్క్‌షాప్‌లో మంత్రి కే తారకరామారావు
- 7 పట్టణాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానం

ప్రభుత్వ వైఖరికి రైతు బలైండు

రాములుది ఆత్మహత్య కాదు

ప్రభుత్వ హత్యే : బండి సంజయ్

కామారెడ్డి జిల్లా కేంద్రం మాస్టర్ ప్లాన్ విషయంలో ప్రభుత్వ వైఖరికి ఒక రైతు బలి కావడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో అడ్లూరు ఎల్లారెడ్డికి చెందిన రైతు పయ్యావుల రాములుది ఆత్మహత్య కాదని.. అది ప్రభుత్వ హత్యే అని ఆయన ఆరోపించారు. బుధవారం రైతు మృతదేహం తరలింపు విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వతమని జిల్లా కలెక్టర్, పోలీసులు భావించకూడదన్న ఆయన.. చట్టబద్ధంగా

(మిగతా 2వ పేజీలో)

ప్రజాస్వామ్యం ఖూనీకి కుట్ర!

- సీఎం మీడియా సమావేశం పెడితే సీబీఐకి ఇచ్చేస్తారా?
- కేసులో సీఎం ప్రతివాదే కానప్పుడు ఎలా తప్పుపడతారు?

- సీఎం వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వడం చట్ట వ్యతిరేకం
- పబ్లిక్ డొమైన్‌లో ఉన్న వాటినే సీఎం ప్రజలకు చెప్పారు
- నిందితులు బెదిరించినట్టే.. రోహిత్‌రెడ్డిని ఈడీ వేధిస్తున్నది
- సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిన తీర్పును రద్దు చేయాలి
- ఎమ్మెల్యేలకు ఎర కేసులో హైకోర్టులో ప్రభుత్వ వాదనలు

హైదరాబాద్, జనవరి 5 : 'దేశంలో మరో పార్టీ పాలించకూడదు. తాము మాత్రమే అధికారంలో ఉండాలి. దీనికోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసైనా సరే అధికారంలోకి రావాలి. ఈ ఏకైక లక్ష్యంతో బీజేపీ అప్రజాస్వామిక విధానంలో పయనిస్తున్నది. సమాఖ్య స్ఫూర్తికి తిలోదకాలిస్తున్నది. ఇంకో పార్టీని అధికారంలో లేకుండా చేయడమే ఏకైక లక్ష్యంగా ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ నేతలు కుట్ర చేశారు' అని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ దర్యాప్తును రద్దు చేసి సీబీఐకి బదిలీ చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, సిట్, ఫిర్యాదుదారు రోహిత్‌రెడ్డి దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లపై హైకోర్టులో గురువారం సుదీర్ఘ వాదనలు జరిగాయి. అప్పీళ్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ టీ తుకారాంజీతో కూడిన ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదనలు వినిపిస్తూ.. యావత్ దేశమంతా బీజేపీ మాత్రమే అధికారంలో ఉండాలన్న అప్రజాస్వామిక విధానంతో సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ ముందుకు వెళుతున్నదని, ఆ క్రమంలోనే ఎమ్మెల్యేల కొనుగోలుకు కుట్ర జరిగిందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్ర

(మిగతా 2వ పేజీలో)

అంజలి తరహాలో మరో దారుణం

- స్విగ్గీ డెలివరీ బాయ్‌ను ఈడ్చుకెళ్లిన కారు
- అక్కడికక్కడే మృతి చెందిన కౌశల్
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

2లో

2,99,92,941

ఇదీ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య

- వీరిలో కొత్త ఓటర్లు 2,78,650 మంది
- ఈ ఏడాది తగ్గిన ఓట్లు 3,63,953
- 2023 తుది జాబితా విడుదల

2లో

వాట్సాప్ గ్రూపుల్లో విద్యార్థినుల న్యూడ్ ఫొటోలు !

- మార్ఫింగ్ చేసి వేధింపులు..బ్లాక్ మెయిలింగ్
- భగ్గుమన్న వీబీఐటీ కళాశాల విద్యార్థులు..ఆందోళన

2లో

పోలవరం ముంపుపై 13న భేటీ

- హాజరుకానున్న తెలంగాణ, ఏపీ, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఉన్నతాధికారులు
- రాష్ట్రాల అభ్యంతరాలపై చర్చించే అవకాశం

హైదరాబాద్, జనవరి 5 : పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై ఈ నెల 13న ఢిల్లీలో కేంద్ర జల శక్తి శాఖ ఆధ్వర్యంలో సాంకేతిక కమిటీ భేటీ జరగనుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం బ్యాక్‌వాటర్ ముంపుపై గత ఏడాది కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సాంకేతిక అంశాలపై కమిటీ వేసిన విషయం విదితమే. పోలవరం బ్యాక్‌వాటర్ ముంపుపై తెలంగాణ ఇప్పటికే ఒక నివేదికను కేంద్రానికి సమర్పించగా... దానిపై సీడబ్ల్యూసీ బదులిచ్చింది. సీడబ్ల్యూసీ లేఖపై అభ్యంతరాలుంటే.. 13న జరిగే సమావేశానికి నివేదికతో హాజరు కావాలని కేంద్రం రాష్ట్రాలకు లేఖ రాసింది. సమావేశానికి తెలంగాణ, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్, ఏపీ అధికారులు హాజరుకానున్నారు. పోలవరం ప్రాజెక్టు వద్ద 150 అడుగుల మేర నీటిని నిల్వ చేస్తే తెలంగాణలో 891 ఎకరాల సాగు భూమి నీట మునగనుంది. ఈ భూములను 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే సేకరించాలి.

కర్షకులు కదం తొక్కారు

- రైతులు, పోలీసుల మధ్య తోపులాట.. పలువురు రైతులకు గాయాలు
- రైతులకు మద్దతు తెలిపిన బీజేపీ, కాంగ్రెస్, టీజేఎస్ నాయకులు
- రైతుల జోలికి వస్తే ఎమ్మెల్సీ కవితకు పట్టిన గతే కామారెడ్డి ఎమ్మెల్యేలకు పడుతుంది
- బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- రైతు మృతితో అడ్లూర్ ఎల్లారెడ్డి పాలకవర్గ సభ్యుల రాజీనామా
- అడ్లూర్ ఎల్లారెడ్డి సర్పంచ్ భర్తపై మహిళా రైతులు దాడికి యత్నం
- నేడు కామారెడ్డి నియోజకవర్గం బంద్‌కు పిలుపునిచ్చిన ఐక్య కార్యాచరణ కమిటీ

కామారెడ్డి,జనవరి5: కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌తో పాటు,రైతు రాములు ఆత్మహత్యతో భగ్గుమన్న ప్రజలతో కలెక్టరేట్ దగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. యువ రైతు రాములు ఆత్మహత్యకు నిరసనగా పెద్ద ఎత్తున రైతులు కలెక్టరేట్ ముట్టడికి యత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పట్టణప్రజలతో పాటు రైతులు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితులు ఉద్రిక్తతంగా మారాయి. కామారెడ్డి మున్సిపాలిటీ తీసుకొచ్చిన మాస్టర్ ప్లాన్‌తో భూములు నష్టపోయిన రైతుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. చర్చి గ్రౌండ్ నుంచి భూ బాధితులు ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీకి భారీగా అన్నదాతలు తరలివచ్చారు. మరోవైపు పోలీసులు కూడా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో బారికేడ్లను తోసుకుని కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కలెక్టర్ కార్యాలయం ముందు రైతులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ర్యాలీలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఇంచార్జి

(మిగతా 2వ పేజీలో)

బండాలేమూర్
పోర్లగడ్డ రోడ్డును పరిశీలించిన సీపీఎం నాయకులు

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 5: మంచాల మండలం బండలేమూరు పొర్లగడ్డ తండ రోడ్డుకు తాత్కాలిక నిర్మాణం కింద 24 లక్షల రూపాయలు మంజూరైన సంగతి తెలిసిందే. ఈ యొక్క రోడ్డు పనులు వారం రోజుల క్రితం ప్రారంభించారు. నిర్మాణ పనులను గురువారం మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ఆధ్వర్యంలో రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. గత కొన్ని నెలలుగా రోడ్డు చెడిపోయి ఈ రోడ్డు వెంట నడిచే నారాయణపూర్ బస్సు నిలిచిపోయింది. శిథిలమైన రోడ్డుపై నడవాలంటే ఇబ్బందికరంగా ఉండడంతో ప్రజల రాకపోకలు అగిపోయాయి. ప్రజలు రాకపోకలు జరపాలంటే పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రోడ్డు పనులు నిర్వహిస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ రోడ్డు పనులు పూర్తి అయితే సుమారు 20 గ్రామాలకు గిరిజన తండాలకు ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని, త్వరగా పూర్తిచేస్తే మళ్లీ ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. ఆగిపోయిన ఆర్టీసీ బస్సును ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు నడిచేలా చూస్తామని చెప్పారు. కాంట్రాక్టర్ పది రోజుల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేష్, కిషన్ నాయక్, శీను తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ శర్మ తల్లి రుక్మిణి భాయ్ ప్రమాదవశాత్తు గాయపడి పవన్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రుక్మిణి బాయ్ ని పరామర్శించి మరొక్క గ్రామవాసి సిపిఐ నాయకులు చిలువేరు ఆంజనేయులు భార్య చిలువేరు అరుణ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న అరుణ ని పరామర్శించి రుక్మిణి భాయ్ అరుణ లకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆశించారు బిజెపి నేత ఉప్పల లింగస్వామి

కంటి వెలుగు రెండో విడత 100 రోజుల్లో పూర్తిచేసి గిన్నిస్ రికార్డు సాధిద్దాం
భువనగిరి బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : కంటి వెలుగు రెండో విడత 100 రోజుల్లో పూర్తిచేసి గిన్నిస్ రికార్డు సాధించేందుకు కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసి నివారించగలిగే అందత్య రహిత తెలంగాణను ఆవిష్కరించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాన్ని సహకారం మనమందరం చేద్దాం అని చెప్పారు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కంటి వెలుగుపై మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితోవంద రోజుల్లో పూర్తిచేసి గిన్నిస్ రికార్డు సాధించాలని అన్నారు భువనగిరి బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

కామినేని లో చికిత్స పొందుతున్న డాక్టర్ సికిలమెట్ల నారాయణను పరామర్శించిన బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్తా మిర్రర్ : నారాయణపూర్ సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి తండ్రి డాక్టర్ నారాయణ అనారోగ్యంతో కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి నీళ్ల శ్రీధర్ నారాయణను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశించారు

విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నివాసంలో కలిసిన భువనగిరి బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ : విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి బిఆర్ఎస్ నేతలు తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్

మిర్యాలగూడ పురపాలక డంపింగ్ యార్డ్‌లో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : నల్గొండ జిల్లాలోనే పారిశ్రామిక ప్రాంతంగా దినగనంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ డంపింగ్ యార్డులో 15 సంవత్సరాలుగా ఇండ్లు హోటల్లు హాస్పిటల్ వివిధ మార్కెట్ లలో సేకరించిన చెత్త వ్యర్థాలను ట్రై సైకిళ్లు,ఆటో టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యాడ్ కు తరలించి కుప్పలుగా పోసిన చెత్త వ్యర్థాలు గుట్టలుగా తలపిస్తున్నాయి. ఈ డంపింగ్ యార్డ్ లో ఇప్పటివరకు 72,000 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉన్నదని మున్సిపల్ అధికారులు అంచనా వేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మున్సిపల్ డంపింగ్ యార్డులలో భారీగా చెత్త వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడంతో ఈ వ్యర్థాలను తొలగించడానికి ప్రభుత్వం పూనుకొని బయో మైనింగ్ చేసేందుకు ఓ సంస్థకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ బయో మైనింగ్ చేయడం ద్వారా 75% వ్యర్థాలను తొలగించవచ్చని, మిగిలిన 25% బయో పెస్టిసైడ్ ఎరువుగా మార్చవచ్చని మున్సిపల్ అధికారులు తెలియజేస్తున్నారు. ఇండ్లు ,షాపులు ,హోటల్లు, మార్కెట్లు ద్వారా సేకరించిన చెత్తను మున్సిపల్ కార్మికులు నిప్పు పెట్టడంతో పరిసరాల్లో ఉన్న గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొన్ని వార్డులలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు నిత్యం గురవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే దుర్గంధం తో కూడిన వాసన వచ్చి శ్వాస కోశ వ్యాధులకు గురి అవుతున్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ 1984 లో ఏర్పాటు కాగా అప్పటి మున్సిపల్ అవసరాలకు అనుగుణంగా గూడూరు గ్రామ శివారులో ఆరు ఎకరాల ఐదు కిలోమీటర్ల ఉండే విస్తీర్ణ స్థలంలో చుట్టూ గోడలు నిర్మించి, ఒక షెడ్డుతో డంపింగ్ యార్డు నెలకొల్పారు. వివిధ పద్ధతుల ద్వారా వచ్చిన చెత్తను వేరు చేస్తూ మొదట్లో బయో ఫర్టిలైజర్ తయారుచేసి వ్యవసాయదారులకు విక్రయించేవారు. ఆ తర్వాత ఈ పద్ధతికి స్వస్తి చెబుతూ చెత్త, వ్యర్థ పదార్థాలను ఇష్టం వచ్చిన రీతిలో పోయటంతో గుట్టలుగా చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయి. గత పది సంవత్సరాల గా మిరియాల గూడా పట్టణానికి 5 కిలోమీటర్ల పరిధి వరకు కొత్త ఇండ్ల నిర్మాణాలు, కాలనీలు ఏర్పడడంతో చెత్త, వ్యర్థాలు సేకరణ కూడా పెరిగింది. కానీ మున్సిపల్ అధికారులు వీటిని వేరు చేయకుండా ఓకే దగ్గరగా పోసి నిప్పు పెట్టడంతో పొగతో పరిసర గ్రామాలైన బాధలాపురం, గూడూరు ,అవంతిపురం, మిరియాలు కూడా పట్టణ ప్రాంతాలైన రాంనగర్ బంధం, ఈదులగూడెం, హౌసింగ్ బోర్డ్ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే తీవ్ర దుర్గంధంతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఏటకెలకు ప్రభుత్వం ఈ చెత్త తొలగింపు కార్యక్రమానికి పోనుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ బయో మైనింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలతో చెత్త వ్యర్థాలు తొలగించాలని, లేకుంటే దుమ్ము, ధూళి గాలి వాటం ద్వారా ఇండ్లు ప్రజలపై చేరకుండా చూడాలని ప్రజలు ప్రజా ప్రతినిధులను, మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

హామీలు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి
ఎన్నికల అప్పుడే పొత్తుపై ఆలోచన: సిపిఎం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తాత్కాలిక ప్రయోజనాలు చూసి నాయకులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని... ప్రయోజనాలు కాకుండా ప్రజల భవిష్యత్తును చూసి అడుగులు వేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో కొందరు పార్టీలు మారుతున్నట్లు వార్తలు వస్తున్నాయని, నాయకులు తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బిజెపి ధన,జన బలమున్న నాయకులను పార్టీలో చేర్చుకొని తమ పార్టీని బలోపేతం చేసుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బిజెపి తమ తప్పులను కప్పిపుచ్చుకొని రాష్ట్రంలో మత విద్వేషాలు తెప్పించి బలపడాలని చూస్తుందని ఆరోపించారు ఎమ్మెల్యేల ఎర కేసులో తనకు సంబంధం లేదని చెప్పుకున్న బిజెపి ఇప్పుడు ఆ కేసును సిబిఐ కు అప్పగించాలని ప్రయత్నం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు ఎన్నిక తర్వాత బిజెపి కొత్త స్పీడు తగ్గిన తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు అందులో భాగంగానే ఈనెల 7న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఆ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేస్తుందని గుర్తు చేశారు. మతతత్వ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా టిఆర్ఎస్ పోరాడిందని ఆ పార్టీని ఓడించిందికే ఇప్పుడు కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించాడని చెప్పారు. బిజెపి ఆగడాలను ఆడుకునే వారికి తమ పార్టీ మద్దతు ఎప్పుడు ఉంటుందని చెప్పారు రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి రావలసిన నదీ జలాల విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తేల్చక నాన్చుడి ధోరణి చేస్తుందని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల బతుకు భారంగా మార్చారని వాటిని మరిపించేలా బిజెపి అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. బిజెపి వలన రాష్ట్రం వినాశకరం అవుతుందని చెప్పారు. ముస్లిం జనాభా గణియంగా ఉన్నాయి రాష్ట్రంలో ద్వేష భావం పెంపొందించేందుకు కుట్రలు చేస్తుందన్నారు. చివరకు చిన్న పిల్లల్లో కూడా విదేశాన్ని పెంచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి ప్రమాదకరమైన రాజకీయం రావడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వాటి అమలు కోసం ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. పోడు భూముల రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రేషన్ కార్డులు పింఛన్లు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. రా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎస్ఐ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ నిబంధనలు ఉన్నాయని పాత పద్ధతి ద్వారానే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గురించి సిపిఎం ఏ పార్టీతో చర్చలు జరపలేదని ఎన్నికల పడే చర్చలు విషయం మాట్లాడుతామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దబ్బికార్ మల్లేష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి సభ్యులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకురాలు పద్మ, రైతు సంఘం నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకే పట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి5: ఎట్టకేలకే ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకం పూర్తయింది. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ 14 మంది డైరెక్టర్లను ప్రభుత్వానుసారం నియమించడం జరిగింది. ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి సిఫారసు మేరకు ఉత్తర్వులు వెలువరించిన తెలంగాణ ప్రభుత్వం. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఏర్పుల చంద్రయ్య, వైస్ చైర్మన్ గా కల్వకోలు రవీందర్ రెడ్డి ,14 మంది డైరెక్టర్ల తో వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం. డైరెక్టర్లుగా పాశం రవీందర్ గౌడ్, బుట్టి రాములు, మొగిలి పావని, తలారి మల్లేష్, నేనావత్ శంకర్ నాయక్ , నారి యాదయ్య, మహ్మద్ జానీపాషా, మంగ వెంకటేష్, ఆడాల గణేష్, కాయితి వెంకట్ రెడ్డి, మిర్యానం కిరణ్ కుమార్, ఎర్రమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

45 సంవత్సరాలు ప్రజలకు అందించిన వైద్య సేవలే నారాయణకు శ్రీరామరక్ష
రాష్ట్ర బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కర్నే అరవింద్

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి తండ్రి డాక్టర్ నారాయణ అనారోగ్యంతో ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కర్నే అరవింద్ డాక్టర్ నారాయణను పరామర్శించారు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అని తెలిపారు కర్నే అరవింద్ మాట్లాడుతూ నారాయణపూర్ మండల ప్రజలకు 45 సంవత్సరాలు వైద్య సేవలు అందించిన డాక్టర్ సికీలా మెట్ల నారాయణ సేవలను గుర్తు చేశారు కర్నే అరవింద్ వీరితోపాటు నారాయణపూర్ సర్పంచ్ సికీలామెట్ల శ్రీహరి వార్త మిర్రర్ రిపోర్టర్ ఏలే భాస్కర్ పాల్గొన్నారు

రాజన్న సిరిసిల్ల జోన్ నూతన డిఐజిగా రమేష్ నాయుడు
మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట కమిషనర్ శ్వేత, అడిషనల్ డిసిపి మహేందర్

సిద్దిపేట ప్రతినిధి (వార్త మిర్రర్) : రాజన్న సిరిసిల్ల జోన్ నూతన డిఐజిగా గురువారంనాడు కె. రమేష్ నాయుడు, ఐపీఎస్, కరీంనగర్ కేంద్రంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ , అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన డిఐజి జిల్లా భౌగోళిక పరిస్థితులు శాంతిభద్రతల గురించి సిపి శ్వేత ను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలచేత ఎన్నుకున్న సర్పంచుల వ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ లో ప్రజాలచేత ప్రజాస్వామ్యపద్ధతి లో ఎన్నుకున్న సర్పంచుల వ్యవస్థ ను పూర్తిగా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జి బీర్ల అయిలయ్య గారు..ఆత్మకూరు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీర్ల అయిల య్య మాట్లాడుతూ.రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.సొంత డబ్బులు పెట్టి గ్రామాలు అభివృద్ధి చేసుకుంటున్న సర్పంచులకు కేం ద్రం నుండి వచ్చే నిధులను ఫోర్జరీ చేసి డబ్బులు ఖజేశారని ఆరోపించారు.తెలంగాణ అభివృద్ధి అని చెపుతున్న సీఎం కేసీఆర్ తెలంగాణ కు వచ్చే సర్పంచుల నిధులను మాయం చేసారని ఆరోపించారు. దీనికోసం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిరసన కు పిలుపునిస్తే ఎక్కడకి అక్కడ అరెస్టులు చేసారని అన్నారు.మిగులు బడ్జెట్ తో సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే ఇప్పుడు అప్పుల తెలంగాణ ఎలా అయిందో చెప్పాలన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరూ మీకు బుద్ధి చెప్పి గోరి కడుతారని అన్నారు..ఏ గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ లు లేవాని,ఉచితంగా ఇస్తున్న పథకాలు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇచ్చిన పథకాలెన్నారు. సర్పంచులు డబ్బులు వెంటనే అకౌంట్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు.సర్పంచులు పక్షాన రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేంద్ర గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, తుక్కపురం సర్పంచ్ దయ్యాల రాజు, పల్లెర్ల ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ తండ నరసింహ, ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు పంజాల నర్సయ్య, మురారిశెట్టీ మల్లేశం, జన్నాయికోడె యుగంధర్, రంగ స్వామి,కోరే మల్లేశం, ఎలగందుల శ్రీను, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎ.కిరణ్, జి. నవీన్, వై సుభాష్, ఎల్. మహేష్, డి. భరత్ పాల్గొన్నారు.

బిజెపిని బలోపేతం చేయడానికి బూత్‌స్థాయి నాయకులతో భేటీ అయిన అందెల

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : బూత్ స్థాయిలో కార్యకర్తలు బలోపేతం అయితేనే ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవుతారని కొడంగల్ నియోజకవర్గం పాలక్ మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు రెండోరోజు ఉదయం కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామంలో బూత్ స్థాయి మండల నాయకులతో భేటీ అయ్యారు. అధికార పార్టీ టీఆర్ఎస్ నాయకుల అవినీతికి అధికార యంత్రాంగం వత్తాసు పలికితే సోషల్ మీడియా వేదికగా యువత స్పందించాలని శ్రీరాములు పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా వ్యవహరించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లేల గూడా ప్రభుత్వ పాఠశాలలో టిఎల్ఎం మేళాలో పాల్గొన్న చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్..మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ జిల్లేల గూడా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన టి ఎల్ ఎం మేళా లో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి . కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయులు స్వతహాగా ఎటువంటి ప్రణాళికలు రూపొందించి చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా విద్యను బోధించవచ్చు అని అన్నారు. ఉపాధ్యాయులు సైతం కొత్తగా వారి నైపుణ్యం ద్వారా ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లాపరిషత్ చైర్మన్ తీగల అనిత హరనాథ్ రెడ్డి మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ కార్పొరేటర్లు కొ ఆప్షన్ సభ్యులు మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పగడాల కనకయ్య ఫౌండేషన్ (పీకే ఎం ఎఫ్) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 5: యాచారం మండలం, తాడిపర్తి గ్రామానికి చెందిన సామ శ్రీకాంత్ తల్లి, తండ్రి, కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో అదే గ్రామానికి చెందిన సామ నర్సింహ్మ ద్వారా విషయం తెలుసుకుని పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు గురువారం 10,000 వేల రూపాయల ఆర్థిక సాయం సమ శ్రీకాంత్ కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మాడుగుల శిరీష, ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, పుప్పాల పాపయ్య ,భాస లక్ష్మణ్ పాల్గొన్నారు. ఫౌండేషన్ తరపున చైర్మన్ ముత్తు ప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తున్నందుకు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఎంత ఎదిగినా గురువు ముందు విద్యార్థులమే ఏఈసీఎస్ ని సందర్శించిన పూర్వ విద్యార్థి

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 05:మాధవ రెడ్డి (డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ సర్వీస్ విఎఫ్ఎక్స్ హాలీవుడ్ అండ్ సి ఓ ఆఫ్ రోటో మేకర్) గురువారం ఏ ఈ సి ఎస్-1 ని పూర్వ విద్యార్థి సందర్శించారు. ఆయన విద్యార్థులకు సూచనలు,సలహాలు ఇచ్చారు.మాధవరెడ్డి తను ఈ పాఠశాలలోనే ప్రాథమిక,మాధ్యమిక విద్యను అభ్యసించానని, తను ఇంతటి స్థాయికి రావడానికి ఈ పాఠశాలలో చదువుకున్న అనుభవాలే తన విజయానికి మొదటి మెట్టు అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులు విద్యతో పాటు లక్ష్యసాధనకు కృషి చేయాలని,తన కృషి,పట్టుదల,అనుభవాలు అన్ని విద్యార్థులతో పంచుకున్నారు.మాధవరెడ్డి సంస్థలు మూడువేల మందికి ఉపాధి కల్పిస్తున్నారు.ఎంత ఎత్తుకు ఎదిగినా తను ఎల్లప్పుడూ గురువుల ముందు విద్యార్థినే అని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ రావు మాధవరెడ్డిని సత్కరించారు.ఆయనతోపాటు కరోనా సమయంలో విద్యార్థులకు,బోధనా సిబ్బందికి సహాయపడిన వివిఎస్ఎ శాస్త్రిని కూడా ప్రిన్సిపల్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్ రావు,ప్రధానోపాధ్యాయురాలు సోనియా కపూర్,బోధన సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో వన్‌స్టాప్ సఖి సెంటర్ భవనాన్ని ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : ఎల్ బి నగర్ నియోజకవర్గం వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో 60 లక్షల రూపాయలతో నిర్మించిన వన్‌స్టాప్ సఖి సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ దాయనంద్ గుప్తా తో కలిసి ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సఖి కేంద్రాలు మహిళలకు రక్షణ కల్పించే కవచంలా పని చేస్తున్నాయన్నారు. సమాజంలో మహిళలు హింస వేధింపుల నుంచి బయట పడేలా సఖి కేంద్రాలు భరోసా కల్పిస్తున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాలికలు యువతులకు అండగా నిలిచి వారిలో మనో ధైర్యాన్ని నింపి కొత్త జీవితం ప్రారంభించేలా సాయపడటంలో ఇతోధిక కృషి చేస్తున్నాయన్నారు.మానసిక స్థితి సరిగ్గా లేని మహిళలకు వైద్య సాయంలో తోడుగా ఉంటోందని మొత్తం మీద అతివల పాలిట అమ్మగా సఖి కేంద్రం మారిందన్నారు మహిళలకు అత్యవసర పునరావాసం కోసం గదులు పోలీస్ సాయం న్యాయ సాయం వైద్య సాయం వంటి అన్ని వసతులు కోసం దాదాపు రూ. 60 లక్షల రూపాయలతో నేడు ప్రారంభిస్తున్న భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు.వన్‌స్టాప్ సెంటర్(సఖి) ఆపదలో ఉన్న మహిళను అన్నివిధాలా ఆదుకునే చోటని గృహహింస వేధింపులు దాడులు ప్రమాదాలకు గురైన మహిళకు తక్షణవైద్యం న్యాయ ఆర్థికసాయం అందించే కేంద్రాలుగా హింసకు గురైన మహిళలు, బాలికలకు సఖి పథకం ద్వారా వైద్య, న్యాయ సహాయం మానసిక సలహాలు, తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు గృహహింస వరకట్న వేధింపులు పనిచేసే చోట వేధింపులు లైంగిక వేధింపులు ఆడపిల్లల అమ్మకం అక్రమ రవాణా నివారణ కోసం మహిళ హెల్ప్ లైన్ 181 కు ఫోన్ చేయాలని మహిళలకు ఎదైనా అన్యాయం ఆవమానం జరిగినట్లయితే వెంటనె 1098, 100 టోల్ ఫ్రీ నంబర్లుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఈ విషయంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ లో మహిళలకు భద్రత కల్పిస్తూ భరోసా ఇస్తూ ప్రవేశపెట్టిన షీటీంలు నేడు దేశానికే ఆదర్శం అయ్యాయని,బహిరంగ జనసమ్మర్థక ప్రాంతాల్లో మహిళలకు పోకిరీల

వేధింపుల నుండి కాపాడుతున్నాయన్నారు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా మహిళలతో పాటు అందరి భద్రతకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లాలో సఖి (వన్ స్టాప్ సెంటర్) ఏర్పాటు అయిన నాలుగేళ్ళ కాలంలో ఇప్పటి వరకు 4 ,956 కేసులు నమోదు కావడం జరిగింది. ఇందులో అత్యధికంగా 3246 గృహ హింస కేసులు ఉన్నాయన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 4654 మందికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు 2070 మందికి న్యాయ సహాయం అందించడం జరిగింది. 429 మందికి వైద్య సహాయం, 865 మందికి పోలీస్ సపోర్ట్, 1239 మందికి తాత్కాలిక వసతి 184 మందిపై పోస్కో చట్టాన్ని ప్రయోగించడం జరిగిందన్నారు.

చల్లా లింగారెడ్డి జడ్పీ హై స్కూల్ లో తొలి మెట్టు కార్యక్రమంలో ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జడ్పీ హై స్కూల్ లో తొలి మెట్టులో భాగంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనోపకరణ కృత్యాల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించి తిలకించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థ లో స్పష్టమైన మార్పులు వచ్చేలా ముఖ్యమంత్రి కేసీఆర్ గుణాత్మక విద్యను అందించటానికి తెలంగాణ రాష్ట్రం లో కృషి చేస్తున్నారని అన్నారు. గురుకులాలు స్థాపించి నాణ్యమైన విద్య అందిస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టి,అన్ని రంగాల్లో ప్రతిభ చూపేలా తయారు చేస్తూ తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడైనా పోటీ పడేలా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అన్నారు.మన ఊరు మన బడి తో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని అన్నారు.కరోనా కాలంలో వెనుకబడ్డ విద్యార్థుల విద్య నైపుణ్యాలను మెరుగు పర్చటానికి తొలిమెట్టు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినట్లు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం)ద్వారా 5 వ తరగతి వరకు విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేటట్లు బోధించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఒరవడి సృష్టించి కొత్త ఆలోచనలతో వివిధ బోధన పద్ధతుల ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వం ఒక మహా యజ్ఞంగా ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు.దీన్ని రూపొందించడం వెనక,ప్రతి ప్రాంతం ప్రతి రంగం ప్రతి భాషకు చెందిన నిపుణులు కఠోరమైన శ్రమ చేయాల్సిన అవసరం ఉందని టీచర్లు వారి అంచనాల ప్రకారం బోధనా సామాగ్రిని సిద్ధం చేసుకోవడం ముఖ్యం అని ఇందుకు సంబంధించి భిన్నమైన ఆలోచనలు వస్తున్నాయని,చాలా మంచి మార్పు వస్తుందని,ఈ విద్యావిధానాన్ని అమలుచేసేందుకు ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు.బోధనాభ్యసన సామగ్రి వినియోగంతో బోధన సులభతరమవుతుందని విద్యార్థుల్లో అభ్యసన వేగం పెరుగుతుందని ఉపాధ్యాయులు

తాము తయారుచేసిన బోధనోపకరణాలను ఉపయోగించి సృజనాత్మకంగా బోధన చేయటం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు.వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ రకాల బోధన సామాగ్రి ఎంతగానో ఆకట్టుకొంటోందని వారిని అభినందించారు. విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకే ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,విద్యార్థులకు భాషా పరిజ్ఞానం రాయడం చదవడంతో పాటు గణితంలో పట్టు సాధించేలా ప్రణాళికలను రూపొందిస్తున్నామని,ప్రతి పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ఉపాధ్యాయులు ఏ గ్రేడ్‌లో ఉండేటట్లు తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ డిఈఓ సుశీందర్ రావు మీర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి కార్పోరేటర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్తా..

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి : అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యుజే- 143 యూనియన్ అనుబంధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నేడు మంత్రి కేటీఆర్ హుజూర్ నగర్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కలిసి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిటేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని జర్నలిస్టుల సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్పందించి మాట్లాడుతూ. అర్హులైన జర్నలిస్టులం దరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయిస్తానని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కేటీఆర్తో చర్చించి పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే- 143 యూనియన్ అనుబంధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు దొంతగాని రాజారమేష్, దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, వట్టికూటి మహేష్, దుగ్గి

విజయ్, శివభిక్షం, కడియాల కిరణ్, హజార్, నాగప్రవీణ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధ దులు లింగం మధు, పాలెల్లి నరేష్, దొంతగాని రమేష్, ఆదినారాయణ, బత్తిని శోభన్, మిద్దే రాకేష్, మిర్యాల శ్రీనివాస్, సైదానాయక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

షెడ్యుల్ కులాల రైతులకు కూరగాయల నారు మొక్కలు పంపిణి చేసిన కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు

హుజూర్ నగర్ జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలో కృషీ విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి వారు సూర్యాపేట జిల్లా లోని షెడ్యూల్డ్ కులాల రైతులకు షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా ప్రో ట్రేలలో పెంచిన నాణ్యమైన కూరగాయల నారు టమాట మరియు మిరప నారు మొక్కలను 18 మంది రైతులకు . గంట అమెరేదర్ రెడ్డి, డైరెక్టర్, శ్రీ అరోబిందో గ్రామీణభివృద్ధి సంస్థ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రైతులు కూరగాయల సాగు వళ్ళ అధిక ఆదాయం పొందవచ్చునని అనీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బి. లవ కుమార్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లడుతూ రైతులు వరి సాగు తో పాటు అనువైన భూమి కల వారు కొద్ది స్థలంలో కూరగాయల సాగు చేపట్టడానికి దృష్టి పెట్టాలని తద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. సి. హేచ్. నరేష్, ఉద్యాన శాస్త్రవేత్త, టమాట, మిరప పంట సాగు

విధానం, పోషక, తెగుళ్ల పురుగుల యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డి. ఆదర్శ్, టి. మాధురి, ఎన్. సుగంధి మరియు రైతులు సుధాకర్, నీరజా, వెంకన్న, రాములు కోటపహాడ్, రావిపహాడ్, తుమ్మలపెన్ పహాడ్, ఇలపురం, గజులమల్కపురం, పోనుగొడు, గడ్డిపల్లి, కుతుబుషపురం గ్రామాలకు చెందిన తదితర రైతులు పాల్గొన్నారు

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి విమానాశ్రయంలో స్వాగతం పలికిన భువనగిరి బిఆర్ఎస్ నేతలు

యాదాద్రి వార్త మిర్రర్ : విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డికి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన భువనగిరి బిఆర్ఎస్ నేతలు భువనగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం పాండు తాజ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్ భువనగిరి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందజేత

వార్త మిర్రర్, చింతపల్లి జనవరి 5: చింతపల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొప్పరి వెంకటయ్య రాజమణి ల కూతురు అశ్విని గుండె జబ్బుతో బాధపడుతూ చికిత్స కు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. అశ్విని తండ్రి గతంలోని అనారోగ్యంతో మృతి చెందడాడు. తల్లి పక్షవాతంతో మంచాన పడింది. ఈ తరుణంలో చింతపల్లి కి చెందిన నాయకులు అయితమోని ధనరాజ్, మహమ్మద్ రంజాన్ ల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పూల యాదయ్య ముదిరాజులు అశ్విని ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సాయం గురువారం అందజేశారు .

బిఆర్ఎస్ పార్టీ లో చేరిన సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) సర్పంచ్ ఆదూరి పద్మ

హుజూర్ నగర్ జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన గరిడేపల్లి మండలం వెలిదండ సర్పంచ్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సర్పంచ్ ఆదూరి పద్మ కోటయ్య మరియు వారి కుమారులు గురువారం హుజూర్ నగర్ క్యాంపు కార్యకాయంలో యంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వెలిదండ సర్పంచ్ ఆదురి పద్మ కోటయ్య భరత్, వెంకటేష్ వర్లు వీరితో పాటు పలువు పార్టీ లో చేరారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వీరికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి రామ్ సైదులు వెలిదండ ఎంపిటిసి ములకలపల్లి విజయ రవి, బానోతువీటి నాయక్ ,కుక్కడపు గురువయ్య కాశయ్య, మురళి,పెరబోయిన వెంకన్న ప్రసాద్ జయరాం నాయక్, గుడెపు యాదగిరి, పిట్ట నర్సయ్య కోట మట్టపల్లి,ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : హైదరాబాదులోని జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆఫీస్ నందు నూతన సంవత్సర క్యాలెండర్ను తలకొండపల్లి మండల జడ్పీటిసి ఉప్పల వేంకటేష్ చేతులమీదుగా గురువారం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు వెలికి తీసే ప్రయత్నంలో పత్రికలు కీలకంగా పరిచేస్తున్నాయని ప్రజా సమస్యల పరిష్కరించడానికి ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్తున్న పత్రికలకు అభినందనలు తెలియజేశారు.సమాజంలో పత్రికల పాత్ర గొప్పదని,వార్తల సేకరణలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాస్వామిక పాలన విధానాన్ని వ్యతిరేకించే రాజకీయ ప్రభుత్వాలపై పత్రికలు పోరాటం చేసి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను చూపిస్తూ ప్రజలకు పత్రికల ద్వారా సమాచారాన్ని చేరవేసే యజమాన్యాలకు జెడ్పిటిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్‌తో పాటు ప్రజాసాక్షి కల్వకుర్తి ప్రతినిధి మీసాల మహేష్,విరబొమ్మా బుచ్చిబాబు నాయకులు కిషోర్,నరేందర్ వెంకట్ రెడ్డి,నరసింహ,గిరిధర్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలి

ఘడియ గౌరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య

వార్త మిర్రర్, చింతపల్లి జనవరి 5: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘడియ గౌరారంలో చింతపల్లి షిరిడి సాయి బాబ మందిరం చైర్మన్ మంచికంటి ధనంజయ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టు, గుర్తింపు కార్డులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఎల్లవేలలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీలక్ష్మి విద్యాసాగర్ రావు, మండల విద్యాధికారి శ్రీ గురువారావు, మండల ఎఫ్ ఎల్ ఎన్ అధికారి శ్రీమతి శరత్ యామిని, యు పి ఎస్ నెల్వలపల్లి ప్రధానోపాధ్యాయుల వేణు , పాఠశాల చైర్మన్లు, తంగెళ్ళ శ్రీనివాస్, రహీం పాఠశాల ఉపాధ్యాయులు పి. భాగ్యలక్ష్మి, ఎల్. అచ్చాలి, కె.సైదులు, కె. కృష్ణ, జి. సుమలత, జి. శ్రీని వాసులు, ఎండి. షరీఫ్, సిఆర్పీ శ్రీనివాస్ రెడ్డి , ఎండి రవూఫ్, ఎన్ సిసి క్యాడెట్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 05 : మాజీమంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జగిత్యాల లోని వారి నివాసంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజాం. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు కుషాయిగూడలో మేడ్చల్ జిల్లా అర్చక ప్రవేశ పరీక్షలు

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 05:ఈనెల 6,7వ తేదీలలో(శుక్రవారం,శనివారం) కాప్రా సర్కిల్ కుషాయిగూడ శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా అర్చక ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ తెలిపారు.ఈసందర్భంగా గురువారం పద్మావతి వేంకటేశ్వర ఆలయంలో పరీక్ష ఏర్పాట్లను అధికారులతో కలసి ఆమె పరిశీలించారు.ఈ ప్రవేశ పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు ఆన్లైన్లో అందుబాటులో ఉంచిన హాల్ టికెట్లను పొందాలని సుచించారు.పరీక్ష రాసే అభ్యర్థులు అరగంట ముందే పరీక్ష హలు చేరుకోవాలని సుచించారు. మొదటి పరీక్ష శుక్రవారం ఉదయం 9:30 కు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగుతుందని, మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ద్వీతీయ పేపర్ ఉంటుదని తెలిపారు.శనివారం ఉదయం 9:30 కు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 వరకు వరకు తృతీయ పేపర్, మద్యాహ్నం 02 గంటల నుంచి వోరల్ ప్రాక్టిస్ ఉంటుందని ఆమె తెలిపారు.పరీక్షలో పాల్గొనే అభ్యర్థులకు మద్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్టు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ అన్నపూర్ణ తెలిపారు.

నోముల సత్తయ్య మృతి చాలా బాధాకరం : కేతావత్ భీల్యానాయక్

చందంపేట జనవరి 05 వార్త మిర్రర్ : చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నోముల సత్తయ్య గుండెపోటు తో మరణించారు... టిపిసిసి మెంబర్ కేతావత్ బీల్యా నాయక్ స్వగృహానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో మునుకుంట్ల శేఖర్ గౌడ్,కిరణ్ నాయక్,లక్ష్మన్ నాయక్, గోపాల్, జైపాల్ నాయక్, నాగార్జున, తదితరులు ఉన్నారు.

బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 05 : ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కోరుట్ల కు వస్తున్నారు సరే మీ నియోజకవర్గం ఎలా ఉంది అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే మా కోరుట్ల నియోజకవర్గం ఎక్కడ వేసిన గొంగళి ఎక్కడి అన్నట్లు అభివృద్ధికి నోచుకోకుండా వివక్షకు గురవుతుంది ఇదేమీ అన్యాయం అభివృద్ధికి నోచుకోకపోవడానికి కారణం మా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లేదా మీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు లేదంటే మీ మంత్రుల ద్వారా అభివృద్ధి జరగలేకపోతుందా జవాబు చెప్పండి. మాడవేణి నరేష్ కోరుట్ల 22వ వార్డు కౌన్సిలర్

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సంధర్భంగా పేదలకు దుప్పట్ల పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 05 : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సంధర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరుట్ల సాయిబాబా గుడిలో పూజలు చేయించి, నిస్సహాయలైన పేదలకు దుప్పట్లు" పంపిణీ చేయడం జరిగింది ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ.రైతు జన బంధవుడు, బడుగు,బలహీన వర్గాల నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ,, ప్రజా శ్రేయస్సు కై పాటుపడుతున్న నాయకుడు అని అన్నారు.రైతులకై , బడుగు, బలహీన, వర్గాల అభివృద్ధికి , సంక్షేమానికి పాటుపడుతున్న నాయకుడు జీవనరెడ్డి అని అన్నారు. ఎమ్మెల్సీ జీవనరెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని , ఆయురార్గ్యలతో, ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి నాయకులు కాటిపెల్లి శ్రీనివాసరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి సత్యం రెడ్డి , బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మెటపెల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు యేలేటి శశిధర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎర్దంది మోహన్ రెడ్డి, మారు శ్రీనివాస్ రెడ్డి,సల్ల నందు, జనీల్, సురేందర్రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విజయ్ పటేల్, రహమాన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

అంబ భవాని లిఫ్టుతో నేరడుగొమ్ము మండలం సస్యశ్యామలం

సిఎం కేసీఆర్ తోనే గ్రామాల అభివృద్ధి : బిఆర్ఎస్ హాయంలో పల్లె వాసుల జీవన ప్రమాణాలు మెరుగు

నేరడుగొమ్ము మండలం బచ్చాపురం,పెద్దమునిగల్ గ్రామాలలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

" ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా బచ్చాపురం, పెద్దమునిగల్ గ్రామాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నేరేడు గోమ్ము జనవరి 05 వార్త మిర్రర్ : అంబ భవాని లిఫ్టుతో నేరడుగొమ్ము మండలం సస్యశ్యామలం కావడం జరుగుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఊరు మన ప్రభుత్వం–మన పథకాలు" కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము మండలం బచ్చాపురం గ్రామంలో రూ.20లక్షల,పెద్దమునిగల్ గ్రామంలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రూ.184.56కోట్లతో అంబ భవాని లిఫ్టు పనులు జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం అందించడం జరిగింది అని ఆయన తెలిపారు. సిఎం కేసీఆర్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అని ఆయన అన్నారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సమైక్యతా భావాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. 2014 కు ముందు పాలించిన జెండాలు గ్రామాలను నిండా ముంచితె, ప్రతీ గ్రామానికి కోట్ల రూపాయలు తెచ్చి లెపింది గులాబీ జెండా అని అన్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్ లో సైతం నేటికీ వ్యవసాయానికి ఇస్తున్న కరెంట్ కేవలం 6గంటలు మాత్రమే అని ఆయన హెద్దేవా చేశారు. 2014 కు ముందు మేమే గొప్ప నాయకులం అని చెప్పుకునే పాలకుల హాయం లో కనీసం త్రాగడానికి నీరు దొరకలేదని ఆయన విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి,24 గంటల కరెంట్ వంటి పథకాల తో పాటు పంచాయితీల పరిది లో అంతర్గత రహదారులు , సౌకర్యాల కోసం కోట్లాది రూపాయలు ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లెల లో జీవన ప్రమాణాలు పెంచారని కొనియాడారు. దేశ ప్రజలు , మేదావులు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు, పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య,వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,ఎంపీటీసీ వాంకునవత్ బిక్కు,సర్పంచులు కేతవత్ విజయజవహర్లాలు,పంబలా అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్ గౌడ్, ఏలుక రాములు,శ్రీపతి అంజయ్య,బషీర్,దూడ బావోజి,భారత్,ముక్కమల్ల సాయన్న,వంకూనవత్ నాగు నాయక్,చెన్నకేశవులు,రాజు,ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయ్,ఎంఇఓ సౌమ్య నాయక్,పంచాయతీ రాజ్ డిఇ లింగా రెడ్డి,ఏఈ రాజు,నీలా విజయ్,బాణావత్ రవి,అదెపు ముత్యాలు,బకథట్ల అంజి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 05 : మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయము లో ఈరోజు పెద్దలు శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి. 73 వ జన్మదిన వేడుకల ను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా టీపీసీసీ ఫిషేర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,ఉమ్మడి జిల్లా మత్స శాఖ కార్మిక డైరెక్టర్ కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి, కూన రాకేష్, నల్ల జయకర్ రెడ్డి, బైండ్ల శ్రీకాంత్ , మొగిలి రాజేందర్, ఎండీ అన్వర్, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఇనగాలను కలిసిన కాంగ్రెస్ నేతలు

పరకాల : వార్త మిర్రర్ : హనుమకొండలోని పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని వారి నివాసంలో గురువారం నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధానకార్యదర్శి డాక్టర్ .మలహల్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇనగాల కు శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. మా పై నమ్మకంతో అధ్యక్షుడు పదవి ప్రధాన కార్యదర్శి పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత – మల్లారెడ్డి , పరకాల పట్టన సీనియర్ నాయకులూ ఎక్సరే శ్రీనివాస్, రాయడి జీవన్ రెడ్డి లు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

పరకాల : వార్త మిర్రర్ : నడికుడా మండలం రాయపర్తి గ్రామంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ విద్యార్థులతో భోజనం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు.తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కావెంజర్ లేక విద్యార్థులే రూములు శుభ్రపరచుకోవడం జరుగుతుంది. అదేవిధంగా అన్నం తిన్న తర్వాత విద్యార్థులు కనీసం వాటర్ లేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. విద్యార్థులు టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వన్డే రైస్ కూడా సరిగ్గా లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు విద్యార్థులకు ఇచ్చిన సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, బొచ్చు ప్రేమ్, సాయి, సన్నీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

పి ఆర్ టి యు టి ఎస్ 2003 దైనందిని ఆవిష్కరణ

వార్త మిర్రర్, చింతపల్లి జనవరి 5: పి ఆర్ టి యు టి ఎస్ 2003 క్యాలండర్ ను ఎంపీపీ కొండూరు భవాని పవనకుమార్, మండల విద్యాధికారి గురువా రావు . మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ శరత్ యామిని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమములో మండల అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమార్, వి. సుధీర్ కుమార్, కార్యదర్శి, శ్యామలకిరణ్ , అధ్యక్షులు కొండూరు అంజనేయులు, శేషు, మల్లిఖార్జున్, సుదీర్ రాజు, వెంకటయ్య, వెంకటరెడ్డి, హకీం, ప్రవీణ, అరుణ్ కుమార్, మంచు వెంకన్న, పాల్గొన్నారు.

క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దూదిమెట్ల శివ యాదవ్

చిట్యాల వార్తా మిర్రర్: తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ ఆంజనేయ గౌడు కలిసి బొక్కేను అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు తుంగ బాలు తో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు దూదిమెట్ల శివ యాదవ్ తోపాటు విద్యార్థి విభాగ నాయకులు పాల్గొనడం జరిగింది

కల్వకుర్తి మినీ స్టేడియంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : కల్వకుర్తి పట్టణం మినీ స్టేడియంలో శ్రీ రామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు.క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపుగా 60 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శరీరధారుడ్యం మానసిక ఆరోగ్యం పెంపొందిస్తాయన్నారు. పోటీ తత్వంతో ప్రతిభ కనబర్చేందుకు క్రీడాకారులు ప్రయత్నించాలని తద్వారా విజయం సమ కూరుతుందని,మారుమూల పల్లెల నుంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను వెతికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు

భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టాలి

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం అందుకే అనేక కార్యక్రమాలు.. సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని

మిర్యాలగూడ వార్త మిర్రర్ : గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని టిఎన్ఆర్ గార్డెన్లో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశం డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలో ప్రజా ఉద్యమాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో శాఖలను బలోపేతం చేయాలని ప్రజాసంఘాల నిర్మించి ప్రజల మద్దతును కూడా కట్టాలని కోరారు. బిజెపి వేస్తున్న ఎత్తుగడలను గ్రామస్థాయిలను అణిచివేసి దానివల్ల వచ్చే ప్రమాదాన్ని గ్రామీణ ప్రజలకు వివరించి చైతన్యపరచాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నికల వాతావరణము వచ్చిందని పార్టీలని ప్రజల మద్దతు కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉండే ఎర్రజెండా క్షేత్రస్థాయిలో మరింతగా బలపడేందుకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీకి ఆదరణ పెరిగిందని, అన్ని వర్గాల ప్రజలు కమ్యూనిస్టు పార్టీల వైపు చూస్తున్నారని దీని అవకాశంగా ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉద్యమాలు నిర్మించాలని కోరారు. గ్రామస్థాయిలో సమస్యలపై పోరాటలు నిర్వహించి చేయాలని పార్టీని బలోపేతం కోరారు. కార్యకర్తలు బాధ్యతగా సైనికులుగా పనిచేయాలని కోరారు. రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు కష్టపడి పని చేసి పార్టీ ప్రతిష్టతను పెంచాలన్నారు. ఫిబ్రవరిలో మిర్యాలగూడ జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్,గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాం నాయక్, కూన్ రెడ్డి నాగిరెడ్డి, వీరే పల్లి వెంకటేశ్వర్లు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, ఆయూబ్, తదితరులు పాల్గొన్నారు.

వడాయిగూడెం గ్రామంలో సంక్రాంతి పాట షూటింగ్ సందడి

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న యూట్యూబ్ స్టార్ (డాన్సర్) జాను లహరి

వార్త మిర్రర్, మల్కాజ్గిరి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ బొడ్రాయి సెంటర్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యూట్యూబ్ స్టార్ డాన్సర్ జాను లహరి పాల్గొని సంక్రాంతి పాట షూటింగ్ చేశారు. ఈ షూటింగ్ తో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ పాట చిత్రీకరణ తెలుగు వన్ ఛానల్ ఆధ్వర్యంలో ప్రొడ్యూసర్ కట్టమనేని రవిశంకర్ , మీడియా హెడ్ సుబ్రహ్మణ్యం సారధ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ సత్యసాగర్ మంచి మ్యూజిక్ సమకూర్చగా యూట్యూబ్ స్టార్ డాన్సర్ జాను లహరి బృందం డాన్స్ చేశారు. ఇట్టి పాటను హనుమంతు యాదవ్ స్వరకల్పనలో షూటింగ్ నిర్వహించడం జరిగింది. యాక్టర్ జానులహరి మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు భోగి , సంక్రాంతి , కనుమ శుభాకాంక్షలు తెలుపుతూ నన్ను ఇంత మంచి స్టార్ గా నిలబెట్టిన తెలుగు ప్రజలకు నేను చాలా రుణపడి ఉన్నానని , అలాగే ఈ పాట సంక్రాంతి పండుగకు విడుదల చేస్తున్నట్లు , అందరూ నా యొక్క పాటలను ఆదరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అలాగే ఈ సంక్రాంతికి విడుదలయ్యే పాటను కూడా అంతే ఆదరణతో నన్ను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనీష్ గౌడ్ , ఉప సర్పంచ్ నీల పోశెట్టి , మాజీ సర్పంచ్లు కోట పెద్ద స్వామి , రసాల అమృత నరసింహ యాదవ్ , మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ , టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , టియుడబ్ల్యూజే నాయకులు బొమ్మ నరేందర్ , బద్దుల మురళీ కృష్ణ యాదవ్ , బబ్బురి పోశెట్టి , కామ్రేడ్ కళ్లెం కృష్ణ గౌడ్ , జక్కుల చంద్రయ్య , శెట్టి గోపాల్ యాదవ్ , గుడిసెల అమరేందర్ , వట్టపల్లి రమేష్ , ముద్దసాని వెంకటేష్ , శ్రీశైలం యాదవ్ , ముద్దసాని ఉపేందర్ గౌడ్ , గుండు రవి , యాదగిరి , బబ్బురి సురేష్ గౌడ్ , నోముల నరసింహ యాదవ్ , గ్రామ సెక్రెటరీ ఆమని , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేశంలో ఉచితంగా కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ

మంత్రి జగదీశ్ రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు అందులో భాగంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉచితంగా కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ.. గుజరాత్ రాష్ట్రంలో మంచి నీటి కోసం గొడవలు ఇప్పటికీ జరుగుతున్నాయి కేసీఆర్ పై అక్కసుతోనే తెలంగాణపై బిజెపి ప్రభుత్వం కక్షసాధింపుతెలంగాణ రాష్ట్రాభివృద్ధికి అడుగడుగునా మోడీ ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తుందితెలంగాణ రాష్ట్రానికి దయ్యంలా మోడీ దాపురించిండు.. ఉద్యోగాల పేరిట యువతను మోసం చేసింది మోడీనే.. ప్రభుత్వరంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్ముతున్న దుర్మార్గుడు మోడీ.. మోడీ ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రైతన్నల మోటర్లకు మీటర్లు పెట్టినివ్వను అని చెప్పిన దమ్మున్న నాయకుడు కేసీఆర్.. దేశంలో అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ.. దేశానికి అన్నం పెట్టేది మన తెలంగాణ రైతన్నే .. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలని, దేశమంతా అభివృద్ధి జరగాలనే కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని తీసుకొచ్చారు అన్ని గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సారధ్యంలోనే నియోజకవర్గ అభివృద్ధినియోజకవర్గ అభివృద్ధ తప్ప వేరే ధ్యాస లేని నిస్వార్థపరుడు చిరుమర్తి లింగయ్య..చిట్యాల మున్సిపాలిటినీ ఏర్పాటు చేయించిన ఘనత చిరుమర్తి లింగయ్యదిఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతోనే అయిటిపాముల లిఫ్ట్, మూసీ ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు. మూలకున్న ముసలమ్మకు కూడా సముచిత గౌరవాన్ని కల్పించింది కేసీఆర్ దేశంలో గుణాత్మకమైన మార్పు రావాలంటే కేసీఆర్ ప్రధాని అవ్వాల్సిందే బడుగుల లింగయ్య యాదవ్, కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ యావత్ దేశమంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతోంది దేశమంతా తెలంగాణ రాష్ట్రంవైపు చూస్తోంది..కేసీఆర్ సంక్షేమ పథకం అందని గడపే తెలంగాణలో లేదు. సిఎం కేసీఆర్ ఆశీస్సులతోనే చిట్యాల పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశాం. కెటిఆర్ సహాయ సహకారాలతో అభివృద్ధిలో అగ్రగామిగా చిట్యాల మున్సిపాలిటి..ఇప్పటికే 20 కోట్లతో చిట్యాల పట్టణాన్ని అభివృద్ధి చేశాం..పనిచేసే నాయకులకు, పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉందాం అనినకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ అలాగే పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా బండి సంజయ్ పాల్గొనే 119 నియోజకవర్గాల సమావేశాన్ని పర్యవేక్షిస్తున్న రాష్ట్ర బిజెపి నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : జనగామ జిల్లా కేంద్రంలో జనవరి 7వ తేదీన బిజెపిజాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నిర్వహించే 119 నియోజకవర్గాల పోలింగ్ బూత్ స్థాయి మహా సమ్మేళనం సమావేశంలో భాగంగా జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సన్నాక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనగామ నియోజకవర్గం ప్రభారీ రాష్ట్ర బిజెపి నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ సమీక్ష నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ఆరుట్ల దశ మంత్ హేమలత రెడ్డి కోపం శ్రీనివాస్ పవన్ శర్మ ఉపేందర్ మహిపాల్ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయగౌడ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన ఆంజనేయులు గౌడ్ కి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్యే తో పాటు ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మాడుగుల మండల టిఆర్ఎస్ నాయకులు లాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ క్రీడా పాధికార సంస్థ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆంజనేయులు గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన జి.ఎస్.ఆర్ యువసేన

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : హైదరాబాద్లోని విద్యార్థి తెలంగాణ ఉద్యమ నాయకులు ఉమ్మడి పాలమూరు జిల్లా గద్వాలవాసి డా " ఆంజనేయ గౌడ్ హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్(ఎస్ ఏ టి ఎస్) గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డా. ఆంజనేయ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపూర్ గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, వెల్దండ మండలం సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,అమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,అమనగల్లు మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, యువ నాయకులు వరికుప్పల రాజా శేఖర్, గోరటి గౌతమ్ బొబ్బిలి,బీమా రాజు,లాలయ్య, రమేష్,విజయ్,శివ,చింటూ,తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి మూర్తుజపల్లి పల్లి గ్రామానికి చెందిన బైకని అంజమ్మ / కృష్ణయ్య కి సీఎంఆర్ఎఫ్ 20,000 ఇరువై వెయి రూపాయల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, నిట్ట నారాయణ, కాలే విక్రమ్, కాలే స్వామి, వివిధ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

పలు కుటుంబాలకు పరామర్శ మాజీ డిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను ఎంగి అనిల్ తల్లోజు బాలకిష్టమ్మ మహ్మద్ అబీబ్ కుటుంబాలను పరమార్శించిన బీజేపీ మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నానమోని పాండు రంగారెడ్డి జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బక్కి కుమార్ బిజే వైఎం అదనపు రాష్ట్ర కార్యదర్శి నీలకంఠం పాండు కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ రెడ్డి హరికాంత్ బిజెపి సీనియర్ నాయకుడు జగత్ రెడ్డి జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యుడు గుండ్రాతీ జంగయ్య మండల ఉపాధ్యక్షుడు కోల రమేష్ బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మణరావు బిజెపి సీనియర్ నాయకుడు బక్కులు ఓబిసి మండల అధ్యక్షుడు వడ్డే విజయ్ పవన్ వాల్మీకి ఎట్టి రాజు కొత్తపల్లి పవన్ మండల యాదగిరి సాయిరాం మహేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్లను సన్మానించిన కాప్రా నేతలు

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 05:తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ (ఎస్ ఏ టి ఎస్) చైర్మన్ గా డాక్టర్ ఆంజనేయ గౌడ్ నియమితులైన సందర్భంగా గురువారం ఎల్బీ స్టేడియంలో చేపట్టిన ప్రమాణ స్వీకారానికి నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,బి ఎల్ ఆర్ ఛైర్మన్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ ని శాలువా తో సత్కరించి,హార్దిక శభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సముద్రాల వేణుగోపాల చారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరు అంజయ్య,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కరిపే,రుద్రంగి కరుణాకర్ మేరు,పల్లె కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

బ్యాటింగ్‌తో అదరగొట్టిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : కల్వకుర్తి నియోజకవర్గం లోని మినీ స్టేడియంలో శ్రీ రామాంజనేయం యూత్ నిర్వహించిన క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొని క్రీడాకారులలో ఉత్సాహం పెంచిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన బ్యాటింగ్ తో క్రీడాకారులలో మనోధైర్యాన్ని పెంచేలా చేశాయి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ యువకులు ఇలాగే అన్ని రంగాలలో రాణించాలని విద్యలో కూడా రాణించాలని అలాగే యువకులు సేవా భావంతో క్రీడలతో ముందుకు దూసుకు వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు

కేటీఆర్ దత్తతతో మునుగోడుకు మహర్దశ

బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అభ్యర్థిని మునుగోడు నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గెలిపించిన నెల రోజుల్లోనే మునుగోడు నియోజకవర్గంలోని అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఐదు శాఖల మంత్రులతో వివిధ సమస్యలను తెలుసుకుని మునుగోడు నియోజకవర్గానికి కావాల్సిన అవసరాలను,అధికారులతో చర్చించి తెలుసుకుని మునుగోడు నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించడం నిజంగా గొప్ప విషయమని చెప్పుకోవాలె. గ్రామాల్లో పెద్దమనుషులు మొన్నటి వరకు అనుకున్న మాటేమిటంటే లీడర్లు ఎన్నికలప్పుడు మస్తుగా హామీలు ఇస్తుంటారు, వాళ్లు వచ్చేది లేదు,చేసేది లేదు ఇలాంటి మాటలు మా చిన్నతనం నుంచి ఎన్నో ఎన్నికల్లో విన్నాం అని అనేవాళ్ళు, డిసెంబర్ 1న కేటీఆర్ గారు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్ష నిర్వహించి అభివృద్ధికి పునాదులు వేస్తుంటే.. శభాష్ బిడ్డ నీలాంటి లీడర్ రాష్ట్రానికి అవసరం భవిష్యత్తు మొత్తం నీవెంటే ఉంటామని శపథం చేస్తుండ్రు గ్రామల్లో ప్రజలు, ఇది వాస్తవ పరిస్థితి. కేటీఆర్ మాట ఇచ్చిండు దాన్ని నిలబెట్టుకుండూ అని మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలల్లో ప్రతి నోట ఇదే మాట. మునుగోడు నియోజకవర్గ ప్రజలమైన మేము చాలా అదృష్టవంతులం కేటీఆర్ మా ప్రాంతాన్ని దత్తత తీసుకోవడం నిజంగా చరిత్రలో నిలిచిపోయే సందర్భమే. హైదరాబాద్ కు కుతవిడుపు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేదు.. మన మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ బాధితులు ఎక్కువగా ఉన్న ప్రాంతం, తినె తిండి ,త్రాగే నీరు మొత్తం ఫ్లోరైడ్ తో కూడినవే. మా ప్రాంతంలోని ఫ్లోరైడ్ బాధితులను కాళ్లు చేతులు వంకర్లుగా, దంతాలు పచ్చగామారి, జీవచ్ఛవాల మంచానికే పరిమితమైన ఫ్లోరైడ్ బాధితులను గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన నాయకులు వచ్చి చూసి పోవడమే తప్ప సమస్యను పరిష్కరించిన నాధుడే లేడు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన అనంతరం మునుగోడు నియోజకవర్గ ఫ్లోరైడ్ బాధితుల బాధలను స్వయంగా చూసిన కేసీఆర్ గారే ముఖ్యమంత్రి కావడంతో ఫ్లోరైడ్ సమస్యను శాశ్వత పరిష్కారం చూపించాలనె దిశగా గొప్ప ఆలోచన చేసి మిషన్ భగీరథ అనే పథకానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు మన కేసీఆర్. మిషన్ భగీరథ పథకానికి మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైలాన్ ఏర్పాటుచేసి ఇక్కడి నుండే ఫ్లోరైడ్ పతనానికి శ్రీకారం చుట్టాడు. నేడు నియోజకవర్గంలో ఒక ఫ్లోరైడ్ కేసు కూడా నమోదు కావడం లేదు అంటే ఇంటింటికి సురక్షితమైన మిషన్ భగీరథ మంచినీరు రావడమే దీనికి కారణమని స్పష్టంగా అర్థమైంది. అదేవిధంగా మొన్న జరిగిన మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం కేటీఆర్, ప్రతి ఒక్క హామీని నెరవేర్చే దిశగా కృషి చేస్తున్న తీరుకు అభినందనలు. మునుగోడు నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటు చేయనున్నవి వంద పడకల ఆసుపత్రి, రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం, సంస్థాన్ నారాయణపురం మండలంలో గిరిజన గురుకుల పాఠశాల మంజూరు, కోటి రూపాయలతో బంజారా భవన్ ను ఏర్పాటు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద 100 ఎకరాల్లో టాయ్ పార్క్ ఏర్పాటు దీని ద్వారా పదివేల మందికి ఉపాధి లభిస్తుంది. సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్, తెరెట్ పల్లి లో చేనేత క్లస్టర్లు ఏర్పాటు. మునుగోడు నియోజకవర్గానికి మంజూరు చేసిన నిధులు 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి, 175 కోట్లతో గ్రామీణ అభివృద్ధి, 30 కోట్లతో చండూరు మున్సిపాలిటీ డెవలప్‌మెంట్, 50 కోట్లతో చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేయనున్నట్టు కేటిఆర్ తెలిపారు. వీటితోపాటు చండూరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అవసరమైన చోట విద్యుత్ సబ్ స్టేషన్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో పరిధిలోని పోడు భూముల సమస్యను కూడా పరిష్కరిస్తామని అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఇవన్నీ పనులు భవిష్యత్తులో ఎప్పుడో చేస్తారులె అనుకుంటే పొరపాటు పడ్డట్టే.. సరిగ్గా ఏడు నుంచి ఎనిమిది నెలల్లో ఈ పనులను పూర్తి చేసి మళ్లీ ఎన్నికల్లో మీ ముందుకు వస్తానని తెలపడం నిజంగా గొప్ప దమ్మున్న లీడర్ తోనే సాధ్యమవుతుంది.. కేటీఆర్ మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవడం నిజంగా మునుగోడు నియోజకవర్గ ప్రజలమైన మేము అదృష్టవంతులమే..

బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి
గుండమల్ల సతీష్ కుమార్.
94931 55522.

ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కళలను సాకారం చేసుకోవాలి ఉన్నత స్థాయికి ఎదగాలి
మనం చేస్తున్న ప్రయత్నంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదిరించి ముందు నిలబడాలి అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతాం

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో నిరుద్యోగులు విద్యార్థులు ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తమ కలలను సహకారం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే జన్మ సాకార్థం అవుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో గల ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయం నందు నేడు 06-01-2023 శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ కార్యాలయము నందు చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహకారంతో ప్రారంభం కానున్న ఎస్సై కానిస్టేబుల్ మెయిన్స్ తోపాటు పలు ఉద్యోగాల అభ్యర్థులు ఉచిత శిక్షణా తరగతులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయనున్నాయి సందర్భంగా చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుంది కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్టుగా ఎవరు ఎన్ని విమర్శలు చేసిన అవన్నీ తిప్పి కొడుతూ అభివృద్ధి మన ధ్యేయంగా ముందుకు కదలి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని నిరుద్యోగ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి కృషి చేస్తున్నామని ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి తన ముందున్న లక్ష్యమని ముమ్ముందు సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడానికై కంకణం కట్టుకున్నానని అన్నారు

వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేయాలి
జడ్పిటిసి గీకురు రవీందర్

సిద్దిపేట ప్రతినిధి (వార్త మిర్రర్) : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చిగురుమామిడిలో జరిగిన 'అశా డే' సమావేశానికి స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ హాజరై గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించే భాద్యత ఏఎన్ఎం, అశా వర్కర్లపై ఉందని అన్నారు. ఈ సందర్భముగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హైపాటేటస్ బి, కిడ్నీ, లివర్ ఫంక్షనింగ్, థొరాయిడ్ టెస్టులు, సీబీపీ, లిక్విడ్ ప్రొఫైల్, అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు వంటి 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్ళి డబ్బులు వృధా చేసుకోరాదన్నారు. జబ్బులు ప్రాథమిక దశలో గుర్తించి వైద్య సేవలు ప్రజలు వినియోగించుకునేలా ప్రభుత్వాసుపత్రికి పంపించాలని సూచించారు. వైద్యాధికారి ధర్మా నాయక్ తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు.. కాంగ్రెస్ పార్టీకి షాక్

బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,పీ ఏ సీ ఏస్ డైరెక్టర్, వార్డు సభ్యుడు తోపాటు 40మంది చేరిక
బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు పిఏపల్లి మండలం అజ్మాపురం సర్పంచ్ నగేష్,పీ ఏ సీ ఏస్ డైరెక్టర్ రామకృష్ణ చారి,వార్డు సభ్యుడు రమాదేవిశ్రీనివాస్,తోపాటు గ్రామానికి చెందిన 40మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.పార్టీలో చేరిన వారు సీత శ్రీరాములు,ఇడబోయిన వెంకటేష్,పెరిక విజయ్ కుమార్,జటవత్ శ్రీనివాస్,ఇరుగదిండ్ల దుర్గయ్య,జజల రామలింగం,తాటికోల్ వెంకటేష్,కంబాలపల్లి గోవర్ధన్, వాస్కుల ఇద్దయ్య, జజల లక్ష్మణ్, పెనిమళ్ల శ్రీధర్,పెరిక మహేష్,అశోక్,కొండల్,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,పీ ఏ సి ఎస్ చైర్మన్ వేలుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహా,గుండాల శ్రీనివాస్,ఎర్ర యాదగిరి,గోవర్ధన్,కదరీ శ్రీనివాస్, దేవవత్ నరేందర్,కర్ణయ్య, నిరంజన్, గోవింద్,బోడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్

తలకొండ పల్లి వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన 1) సోప్పరి చంద్రయ్య తండ్రి పేరు సంజన 2) సోప్పరి శంకర్ తండ్రి పేరు చిన్న జంగయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన సొప్పరి చంద్రయ్య, సోప్పరి శంకర్ కుటుంబ సభ్యులు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో.గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ వార్డు సభ్యులు శీను, రవి ,నాయకులు శేఖర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

ఎస్టి సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆర్డిఓ కి వినతిపత్రం అందజేసిన ఏబీవిపి

దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టి సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆర్డిఓ కి వినతిపత్రన్ని అందజేశారు...ఈ సందర్భంగా ఏబీవీపీ దేవర కొండ నగర బాలికల ఇన్చార్జి అంకురి శ్రావ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా స్థానిక నగరంలోని ఎస్టీ సంక్షేమ హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు... విద్యార్థినిలు హాస్టల్లో భోజనం చేయాలంటే భయ మేస్తుంది అని, అన్నంలో రాళ్లు రావడం, ఉదయం వండిన కూరతో రాత్రి కూడా భోజ నం వడ్డిచడం,అదే కాకుండా కళాశాలలకు వెళ్లే విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయక చాలా అస్వవస్థకు గురవుతున్నారు. హాస్టల్ 150 మంది విద్యార్థులకు స్నానా గదులు, స్నానాలు చెయ్యడానికి నీళ్లు లేకపోవడం దురదృష్టకరమని ఆమె అవేదన వ్యక్తం చేశారు..ఎస్టి హాస్టల్లో ఉన్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఈ యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి యల్లమల్ల గోపీచంద్, గోపి, ప్రభు, రాకేష్ ,అఖిల్, ఈశ్వర్, గణేష్, కావ్య, శిరీష, ఊర్మిల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల ఐక్య వేదిక (లైవ్) తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ గా జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్

డిండి (గుండ్లపల్లి) జనవరి 05 వార్త మిర్రర్ : లంబాడీల ఐక్య వేదిక (లైవ్) తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ గా (మహిళా విభాగంలో) నియమితులైన జరుపుల లక్ష్మి బితిరుపతి నాయక్,యుష్ట్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ,సర్పంచ్ బిప్రతాప్ నగర్., ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు కల్పించిన అవకాశాన్ని గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం అంకిత భావంతో పని చేస్తాను అని, గిరిజన సమస్యలపై వాటి పరిష్కారమే దిశగా పనిచేస్తానని, గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాడతానని ఆమె దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కువ జనాభా గిరిజనులు ఉన్నారు కాబట్టి వారిలోని మెరుగైన చైతన్యాన్ని అంతరించిపోతున్న గిరిజన జాతి సంస్కృతిని సంప్రదాయాలను వెలికితీయడంలో నా వంతు పాత్ర ఉంటుందని ఆమె ముఖ్యంగా అవగాహన లేనటువంటి మారుమూల ప్రాంతాలలో గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాడతానని ఆమె పేర్కొన్నారు... అధేవిధంగా నా ఏన్నిక కు సహాకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్ కి, రాష్ట్ర సమన్వయ కర్త గుగులోత్ రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎన్.వి.టి ని సత్కరించిన యూట్యూబ్ ఛానల్

దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయఅవార్డు రావడాని పురస్కరించుకొని ఏస్టివి బంజారా యూట్యూబ్ ఛానల్ సిఈఓ కిషన్ నాయక్, సభ్యులతో కలిసి అధ్యక్షుడు ఎన్.వి.టి నీ ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, యూట్యూబ్ ఛానల్ వారికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఏ సందర్భంలోనైనా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి వద్దకు వెళ్ళినప్పుడు లేదు అన్న మాట ఇంతవరకు రాలేదని ,వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గ ప్రాంత యూట్యూబ్ ఛానల్ కళాకారులని ప్రోత్సహిస్తున్నందుకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులకి, అధ్యక్షుడు ఎన్.వి.టి అన్నకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ హీరో సికిందర్ రాథోడ్, అను, కెమెరామాన్ డీజే సురేష్, భాస్కర్, కొరియోగ్రాఫర్ పౌల్ రాజ్ ,కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తూ ఇమామ్

సిద్దిపేట ప్రతినిధి (వార్త మిర్రర్) : సిద్దిపేట పట్టణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట పట్టణంలో ఉదయం 3 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు పండ్లు, స్వేటర్స్ దుకాణాలు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా కాలిపోవడంతో అత్తు ఇమామ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అత్తు ఇమామ్ మాట్లాడుతూ ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు ఎక్స్ గ్రెషియా అందించాలన్నారు. ఘటన జరిగిన మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం దారుణం అన్నారు. స్థానిక మంత్రి సిద్దిపేటలో ఉండి కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి ప్రమాదానికి జరిగిన గల కారణాలు తెలుసుకొని ఉద్దేశపూర్వకంగా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బతుకు గడవడానికి కష్టంగా ఉండడంతో, ఇతర ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకొని సిద్దిపేటకు వచ్చి వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. అలాంటి వారికి పట్ల అధికారులు, నాయకులు మానవత దృక్పథంతో స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అతిక్. యువజన కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్ ఫయాజ్ సాయి తేజ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ఒక లక్ష 50 వేల వ్యయంతో పబ్లిక్ రీడింగ్ రూమ్ లు ఏర్పాటు : సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మాదాపూర్ గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన పబ్లిక్ రీడింగ్ రూమ్ ను ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి దశలవారీగా నోటిఫికేషన్లు ఇస్తున్నారని అన్నారు.వీటి కోసం సిద్ధం అయ్యే వారు శిక్షణా కోసం నగరానికి వెళ్తుంటారనిపోటీ పరీక్షల విద్యార్థులకు గ్రామంలోనే చెదువుకునేల పుస్తకాలతో ఒక లక్ష 50 వేల వ్యయంతో పబ్లిక్ రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సబితా రెడ్డి తెలిపారు. అన్ని ఉద్యోగాలకు అందరూ హాజరయ్యేలా దశల వారిగా నోటిఫికేషన్లు ఇస్తున్నారు.తెలంగాణ లో ఉద్యోగాల జాతర కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక వైపు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూ మరో వైపు రాష్ట్రంలోని ఎక్కడికక్కడ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు కోచింగ్ ల కోసం డబ్బులు ఖర్చు లేకుండా చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలోని 5 వేల ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.జిల్లాలో 10 పిఆర్ఆర్ లు సిద్ధం చేసినట్లు,ఈ రోజు తుక్కుగూడ మునిసిపాలిటీ లోని మంఖాల్ లో కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు పోటీ పరీక్షల అభ్యర్థులతో పాటు ఇతరులు కూడా వినియోగించుకొనెల వీటిని అందుబాటులో తెస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో,పట్టణాల్లో అందరూ పుట్టిన రోజులు పెళ్లి రోజులు ఇతర అన్ని ప్రముఖ దినాల్లో ఒక పుస్తకాన్ని గ్రంథాలయానికి విరాళం ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ సాయిలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్ డి ఈ ఓ సుశీందర్ రావు మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు జయేందర్ స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి: రామావత్ రమేష్ నాయక్

దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : బహుజన్ సమాజ్ దేవరకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ని హ్యాక్ చేస్తు ట్యాపరింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దేవరకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ ఇన్చార్జి రామావత్ రమేష్ నాయక్ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ లు పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు లిడా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాపర్ చెయ్యడం అనేది పిరికి చర్య అని రాష్ట్రం లో బీఎస్పీ కి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరేస్పి పై ప్రజల ఆదరణ పెరగడంతో తట్టుకోలేని ప్రభుత్వాలు వ్యక్తిగత గొప్యతకు భంగం కలిగిస్తూ ఫోన్ ట్యాపర్ చెయ్యడం సరైంది కాదని ట్యాపర్ చేసిన వారు ఎవరో తెల్చాలని ప్రభుత్వాలు చేస్తే ఏ అధికారం చెత ట్యాప్ చేసావి, ఒకవేళ ఇంకా ఎవరైనా బయటి వారు చేస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూన్నం అని అన్నారు.అనంతరం దేవరకొండ సిఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ కొండ లలిత నాయకులు ఎర్ర యాదయ్య, దయాకర్ ముదిగొండ మొగులయ్య, శ్రీకాంత్,రమేష్ యాదవ్, జాన్, దత్తు నాయక్, మంగు నాయక్, ఊషయ్య, బార్పాటి శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ లో ఏప్రిల్ మాసంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ పురపాలక పరిధిలోని శ్రీ మల్లికార్జున దేవస్థానంలో 2023 వ సంవత్సరం ఏప్రిల్ మాసంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున దేవస్థానంలో యాదవ కులస్తుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఏప్రిల్ మాసంలో ఘనంగా నిర్వహించుటకు యాదవ సంఘం లో తీర్మానం చేశామని . కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. స్వామి వారి కళ్యాణం మరునాడు గొల్ల బీర్ల వేషధారణలతో, ఆటపాటలతో గ్రామ పూరవీధుల కాలనీలలో మహిళలు ఊరేగింపుగా దేవాలయం వరకు స్వామివారికి బోనాల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని అనంతరం స్వామివారికి బోనాలు సమర్పిస్తారని తెలియజేశారు. దీనికి గాను చౌటుప్పల్ పురపాలక పరిధిలోని యాదవ సోదరులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గాను జనవరి 20వ తేదీన ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, బండారు నరసింహ, పెద్దలు ఆవుల ఇస్తారీ, ఆవుల సత్తయ్య, గుణమోని వీరయ్య, ఏరసాని విజయ్ కుమార్, నల్ల పర్వతాలు, మార్గం మల్లయ్య, ఎర్ర సాని సతీష్, జాల అంజయ్య, దేవస్థానం ఉపాధ్యక్షులు నల్ల పద్మయ్య, గుణమోని లింగస్వామి, ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ, యాదవ కులస్తులు మార్గం నరసింహ, మార్గం స్వామి, నల్ల బాలు, మార్గం శివ, ఎరసాని శేఖర్, నల్ల శంకర్, జానీ, వర్ధం లింగస్వామి, మైలారం మల్లేష్, నెలి కంటి నరసింహ, పకీరయ్య, గుణమోని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7 న జరిగే బీజేపీ వర్చువల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

ఎం.అంజయ్య యాదవ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల ఏడవ తేదీన జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని మును గోడు ప్రచారి ఎం అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని హైవే 9 హోటల్లో నారాయణపురం చౌటుప్పల్ మండలాల సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఏడో తారీఖున జరిగే సమావేశానికి బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతు న్నారని బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, ఖమ్మం ఇన్చార్జి కడగంచి రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగ స్వామి, కో కన్వీనర్ నారాయణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, దోనూరు వీరారెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, పెద్దింటి బుచ్చిరెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, జక్కలి విక్రం, మిర్యాల రవి, ఏసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, బత్తుల జంగయ్య, ఉడుగు యాదయ్య గౌడ్, పాలకూర్ల జంగయ్య, ఉబ్బు వెంకటయ్య,, బచ్చనగోని దేవేందర్, పోలోజు శ్రీధర్ బాబు, భాస్కర్, నరసింహ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గిరి, మోగదాల రమేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. పిల్లలందరూ ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులందరికీ తరగతి గదిలో పాఠాలు నేర్పారు. విద్యార్థుల్లో డీఈవోగా చైతన్య, సెక్రటరీగా తేజస్విని, డిప్యూటీ సెక్రటరీగా పూజిత, ప్రిన్సిపాల్ గా హర్షిత, తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు సపరిపాలన వల్ల కొత్త అనుభవాన్ని పొందామని సంతోషంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న సుర్వి నర్సింహా గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోఇటీవల అనారోగ్యంతో మరణించిన మండారి మల్లయ్య కుటుంబానికి మానవతా దృక్పథంతో మాజీ సర్పంచ్ సుర్వి నరసింహ గౌడ్ 100 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు , సర్ పెళ్లి మారయ్య, దొనకొండ పాపయ్య, దొనకొండ పెంటయ్య, బొంగు ప్రవీణ్ గౌడ్, మట్టపల్లి శ్రీశైలం, గుండ్ల లింగస్వామి, బొంగు లింగస్వామి, దొనకొండ చింటూ. మరియు గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ మండారి మార్కు, సుక్క రామచంద్రం, మండారి యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు -ఐక్యత భరోసా
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ జనవరి 5 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండల కేంద్రంలో గూడూరు కేశవరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ వాణి ఐక్యత భరోసా అనే నిరుద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిరుద్యోగ యువత యువకులు తమ యొక్క సమస్యలను , కావలసిన శిక్షణ నైపుణ్యాలను,ఉపాధి అవకాశాలను ఒక్కొక్కరుగా అడగడం జరిగింది.వారికి సావధానంగా సమాధానాలు చెపుతూ నిరుద్యోగులకు భవిష్యత్తు లో భరోసాగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నిరుద్యోగం యువతీ యువకులు పాల్గొనడం జరిగింది

ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ వార్త మిర్రర్: శ్రీలక్ష్మీనరసింహ స్వామి ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడుగా ఉడుగు ఇస్తారి, ఉపాధ్యక్షుడిగా సుర్కంటి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిందం అశోక్, కోశాధికారి ఆరుట్ల లింగస్వామి, క్యాషియర్ పుసుకూరి యాదగిరి, కార్యదర్శి సుర్కంటి యాదిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా టీ.నరేష్, ఎం. లింగస్వామి, పి.సురేష్, టి. మల్లేష్, ఎం.నరేష్, టి. శ్రీనివాస్ గౌరవ సలహా దారులుగా చెమగొని.వెంకటేష్, చింతల.మధుసూధన్ రెడ్డి, చే వగోని రమేష్,కె.సంతోష్ రెడ్డి, ఉదరి.యాదయ్య, తూర్పుంటి శంకర్, మేండే.బుచ్చయ్య, దొనకొండ. మల్లయ్య, కమిటి సభ్యులుగా బొంగు పెద్దులు,ఉదరి యాదయ్య,వర్ధం సురేష్, పాకశ్రీశైలం, ఎం.లింగస్వామి, డి.మల్లయ్య, టి.నరేష్, సిహెచ్ బాలనర్సింహ, మెండె బుచ్చయ్య, కె.సంతోషరెడ్డి,కె.ఉపేందర్ రెడ్డి,శివప్రసాద్,టి.మల్లేష్,ఎన్.సత్తయ్య,ఎం.నరేష్ లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమమీద నమ్మకంతో ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీద్వారా యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తామని తెలిపారు.

సరూర్‌నగర్‌కు రూపాయి కూడా ఇవ్వలేదు: కార్పొరేటర్

సరూర్ నగర్, వార్త మిర్రర్, జనవరి 5 : సరూర్ నగర్ డివిజన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి 24 కోట్ల రూపా యలు పన్నుల రూపంలో చెల్లించినట్టు కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు.కానీ డివిజన్ అభివృద్ధి కోసం తిరిగి 24 రూపాయలు కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకపోవడం ఏంటని ఆమె మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా సమస్యలపై స్పందిం చడం లేదని విమర్శించారు. ఇదే విషయం గురించి డివిజన్ ప్రజలందరికీ ఉత్తరాలు రాశారు అన్నారు.ఆ లేఖలను ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశానన్నారు. దీని ద్వారా డివిజన్ లోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి తెలుస్తుందని ఆమె అన్నారు.

పేద కుటుంబాలకు అండగా
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 5 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన గుద్దటి కృష్ణయ్య అనా రోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం చనిపోయిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తక్షణ సాయంగా రూ.5000 లు ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య, దార్ల వెంకటయ్య, గుద్దటి వెంకటయ్య, వడ్డే పర్వతాలు, అంజి, పెద్దిరాజు, లడ్డు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తున్న
ఆర్ డి టి సంస్థ పై తప్పుడు కథనాలు ప్రచురించడం సరికాదు: బాణాల గ్రామ ప్రజలు

బాణాల,వార్త మిర్రర్: పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తున్న ఆర్డిటి సంస్థ పై తప్పుడు కథనాలు ప్రచురించడం సరికాదని బాణాల గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి బాణాల గ్రామంలో నిరుపేద వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఆర్డిటి సంస్థ పై కొంత మంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం తెలిపారు. ఆర్ డి టి సంస్థ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులు చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తుందని బాణాల గ్రామ ప్రజలు అన్నారు. నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, బట్టల పంపిణీ వ్యవసాయదారులకు చేయూత అందించి ఎన్నో విధాలుగా ఆదుకుంటున్న సంస్థపై ఉద్దేశ పూర్వకంగాఇష్టం వచ్చినట్టు ప్రముఖ దిన పత్రికలు కథనాల రాయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. వచ్చిన వార్తలలో వాస్తవం లేదని ఇదంతా ఆర్డిటి సంస్థ పై బురద చల్లె ప్రయత్నం అన్నారు. తప్పుడు ప్రచారాలు ప్రకటనలు చేయడం ప్రజాస్వామ్యంలో ప్రజల స్వేచ్ఛను హరించడమే తప్ప మరేమీ లేదని అన్నారు. ఆర్డిటి సంస్థ పై దుష్ప్రచారం మానుకోవాలన్నారు . గ్రామంలో ఏమైనా సంఘటనలు జరిగితే లబ్ధిదారులను ఆర్బిఐ లీడర్స్ అడిగి వివరణ తీసుకోవాలని పేర్కొన్నారు. నిరుపేద ఎస్సీ ,ఎస్టీల అభివృద్ధిని అడ్డుకోవద్దంటూ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు. తమ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏం బక్కయ్య, రామస్వామి, కొండలమ్మ, సైదమ్మ ,బాత చెన్నమ్మ, గణేష్ గ్రామం బాణాల గ్రామ ఆర్డిఐ లబ్ధిదారులు పాల్గొన్నారు.

చింతపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ: డి.ఎస్.పి నాగేశ్వరరావు

వార్త మిర్రర్, చింతపల్లి జనవరి 5: చింతపల్లి పోలీస్ స్టేషన్ ను గురువారం దేవరకొండ డిఎస్పి నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ విటల్ రెడ్డి, చింతపల్లి ఎస్సై రమేష్, స్టేషన్ సిబ్బందితో శాంతి భద్రత పరిరక్షణ (లా అండ్ ఆర్డర్) పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఠాణాలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. తీవ్రమైన కేసులపై లోతుగా సమీక్షించాలని,రోడ్డు ప్రమాదాల నివారణ,శాంతి భద్రతల పరిరక్షణ, జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, కేసులు వాటి పురోగతి, దర్యాప్తులో ఏమైనా లోపాలుంటే వాటిపై అధ్యయనం తప్పనిసరిగా చేయాలన్నారు.నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్, అంతర్జాల మోసాలు, వాట్సాప్, మెసేజ్ లతో గుర్తు తెలియని నెంబర్లతో మాయగాళ్లు ఫోన్ చేసి, మెసేజ్ లు పంపుతూ రకరకాలుగా మోసాలకు పాల్పడుతూ బ్యాంకు ఖాతాలోని డబ్బులు ఖాళీ చేస్తున్నారని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. చింతపల్లి ప్రధాన రహదారి కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని డిఎస్పి నాగేశ్వర్ రావు సూచనలు చేశారు.

మాస్టర్‌ప్లాన్‌కు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన

సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతులను ఉద్దేశించి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. కలెక్టర్ వచ్చి మెమోరాండం తీసుకోవాలని డిమాండ్ చేసారు. కలెక్టర్ వచ్చే వరకు కదిలేది లేదని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులకు సహకరిస్తామని, అత్యుత్సాహం ప్రదర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బీజేపీ నేత వెంకట రమణారెడ్డి హెచ్చరించ్చారు. బుధవారం శవాన్ని అడ్డుకున్నట్టు ఇవాళ ఉండదని డీఎస్పీని హెచ్చరించారు. మరోవైపు రాములు మృతికి సంతాపంగా రైతులు మౌనం పాటిస్తుండగా అక్కడికి వచ్చిన సర్పంచ్ భర్త జనార్దన్ రెడ్డిపై వారు దాడికి యత్నించారు. రాజీనామా చేయకుండా ర్యాలీ వద్దకు ఎందుకు వచ్చావంటూ నిలదీశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రైతులను సముదాయించారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ కారణంగా భూమి కోల్పోతామన్న భయంతో రాములు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో వేదనకు గురైన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు రాజీనామా చేశారు. ఉపసర్పంచ్ సహా ఆరుగురు వార్డు మెంబర్లు, పీఏసీఎస్ డైరెక్టర్, ఆరుగురు గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు పదవులు వదులుకున్నారు. రైతుల భూములను లాక్కునే మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. మరోవైపు పోలీసుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే కామారెడ్డి మాస్టర్ ప్లాన్ విషయంలో రైతుల ఆందోళనపై మంత్రి కేసీఆర్ స్పందించారు. అసలు మాస్టర్ ప్లాన్ ఏంటని కామారెడ్డి కమిషనర్‌ను ప్రశ్నించారు. ఈ అంశం గురించి తనకు తెలియదని చెప్పారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ స్టేజీలో ఉందన్న విషయాన్ని ప్రజలకు ఎందుకు చెప్పలేకపోతున్నారని అధికారులను ప్రశ్నించారు. ప్రజాభిప్రాయం ప్రకారం మార్పులు చేర్పులు చేస్తామని చెప్పొచ్చు కదా అని అన్నారు.మాస్టర్ ప్లాన్ వల్ల ఓ రైతు చనిపోయాడంట కదా అని కమిషనర్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలను ఇబ్బంది పెట్టేలా మాస్టర్ ప్లాన్ ఉండాలని తానెప్పుడు చెప్పలేదని అన్నారు. ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యం తమకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల అభ్యంతరాలను వెంటనే స్వీకరించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మరోవైపు కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన రైతులు కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బారికేడ్లు దాటిలోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

నగరాలు,పట్టణాల అభివృద్ధికోసమే మాస్టర్ ప్లాన్

మాస్టర్ ప్లాన్ ప్రజలకు అనుకూలంగా ఉండాలి

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ కేవలం డ్రాఫ్టు మాత్రమే

ప్రజలకు ఎందుకు వివరించలేక పోయారు

పట్టణప్రగతి సదస్సులో అధికారులకు మంత్రి కెటిఆర్ ప్రశ్న

హైదరాబాద్,జనవరి5: నిర్మాణాత్మక నగరాలు, పట్టణాల అభివృద్ధి కోసమే మాస్టర్ ప్లాన్ తయారు చేశామని పురపాలక, ఐటి శాఖల మంత్రి కెటి రామారవు అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రజలకు అనుకూలంగా ఉండాలి.. వ్యతిరేకంగా ఉండొద్దు అని కేటీఆర్ పేర్కొన్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ నిరసనలపై మంత్రి కేటీఆర్ స్పందించారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పట్టణ ప్రగతి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో నెలకొన్న పరిస్థితులను ఆ జిల్లా అదనపు కలెక్టర్‌ను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కేవలం మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమే ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. ఇదే విషయాన్నిప్రజలకు చెప్పాల్సిందని అన్నారు. ప్రజల కోణంలోనే ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యంతరాలు ఉంటే ముసాయిదాలో మార్పులు చేస్తామని ప్రకటించారు. వినతులు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రజలకు అన్ని విషయాలు వివరించాలని సూచించారు. 500 ఎకరాలు ఇండస్ట్రియల్ జోన్‌కు పోతోందని ఆందోళన చెందుతున్నారు. భూమి పోతుందని ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు పత్రికల్లో చూశానని తెలిపారు. ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టేందుకు లేదని స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ పురపాలక శాఖ ఆదర్శంగా ఉండాలని కేటీఆర్ ఆకాంక్షించారు. పట్టణాల అభివృద్ధి కార్యాచరణపై మున్సిపల్ కమిషనర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. పౌరుడు కేంద్రంగా ఉండాలన్న ప్రభుత్వం ఆకాంక్షకు అనుగుణంగా ఎలాంటి మార్పులు చేసినా.. స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగకుంటే కేంద్రం ఊరికే గుర్తింపు ఇస్తుందా కేంద్రం ఇస్తున్న అవార్డులే మన పనితీరుకు నిదర్శనం. 141 పురపాలక సంఘాల్లో 42 'ఓడీఎఫ్‌గుర్తింపు సాధించాయి. మిగతా 99 పురపాలక సంఘాలూ ఇదే స్ఫూర్తితో కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. అధికారులు, యంత్రాంగం కొత్త ఆవిష్కరణలతో వస్తే స్వీకరిస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న అధికారులను గుర్తించి, రివార్డులు ప్రకటిస్తామన్నారు.

అంజలి తరహాలో మరో దారుణం

న్యూఢిల్లీ,జనవరి5: దేశరాజధాని ఢిల్లీ శివారులోని కాంజావాల్ ప్రాంతంలో 20 ఏండ్ల యువతిని కారు 12 కిలోమీరట్ల మేర ఈడ్చుకెళ్లిన ఘటన మరవక ముందే అలాంటి మరో దారుణ ఘటన వెలుగు చూసింది. గ్రేటర్ నోయిడాలో మరో ఘటన చోటు చేసుకుంది. స్విగ్గీ డెలివరీ ఏజెంట్‌ను ఢీ కొట్టిన కారు.. అతన్ని దాదాపు అర కిలోమీటరు మేర ఈడ్చుకెళ్లింది. ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన ఆ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. జనవరి 1వ తేదీ తెల్లవారుజామున గ్రేటర్ నోయిడా సెక్టార్ 14లో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నోయిడాకు చెందిన కౌశల్ స్విగ్గీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. కొత్త ఏడాది సందర్భంగా రాత్రిపూట ఫుడ్ డెలివరీ కోసం వెళుతుండగా సెక్టార్ 14 లోని ఓ ఫ్లైల ఓవర్ దగ్గర వేగంగా వచ్చిన కారు అతను ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌తో పాటు కౌశల్ కారు కింద పడిపోయాడు. కారు అలాగే ఆగకుండా ముందుకు వెళ్లిపోయింది. కారు కింద చిక్కుకున్న కౌశల్‌ను సుమారు అర కిలోమీటర్ మేర ఈడ్చువెళ్లింది. అనంతరం డ్రైవర్ కారును పక్కకు ఆపి చూడగా చక్రాల కింద కౌశల్ కనిపించాడు. ఘటనతో భయాందోళనకు గురైన డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న కారు డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

2,99,92,941
ఇదీ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య

హైదరాబాద్, జనవరి 5 : రాష్ట్రంలో తాజా ఓటరు జాబితా విడుదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,99,92,941 మంది ఓటర్లు ఉన్నారు. 18-19 ఏళ్ల యువతీ, యువకులు కొత్తగా 2,78,650 మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఏటా ఓటర్ల జాబితా సవరణ తర్వాత జనవరిలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రకటిస్తుంది. అందులో భాగంగానే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాసరాజ్ 2023 తుది ఓటర్ల జాబితాను గురువారమిక్కడ విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం సాధారణ ఓటర్లు 2,99,74,919 ఉన్నారు. వీరిలో పురుషులు 1,50,48,250 మంది, మహిళలు 1,49,24,718 మంది ఉండగా, థర్డ్ జెండర్ 1951 మంది ఉన్నారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,740బీ సర్వీసు ఓటర్లు 15,282 మందిని కలుపుకొని మొత్తం ఓటర్ల సంఖ్య 2,99,92,941గా ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల పరిధిలో గత ఏడాది 34867 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటి సంఖ్య 34891కి పెరిగింది. గత ఏడాది రాష్ట్రంలో 3,03,56,894 మంది ఓటర్లు ఉండగా.. డబుల్ ఫొటోలు, నిరంతర మార్పులు, ఇతర కారణాల వల్ల రాష్ట్రంలోని ఓటర్ల జాబితా నుంచి దాదాపు 11,36,873 ఓట్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. కొత్త ఓటర్లు భారీగానే నమోదు చేసుకున్నప్పటికీ గత ఏడాదితో పోలిస్తే ఓటర్ల సంఖ్య 3,63,953 తగ్గింది. రాష్ట్రంలోనే అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 6,41,072 మంది ఓటర్లు, అత్యల్పంగా భద్రాచలం నియోజకవర్గంలో 1,42,813 మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. తుది జాబితా ప్రకారం హైదరాబాద్ జిల్లాలో ఓటర్ల సంఖ్య 42,15,450కి చేరింది. రంగారెడ్డి జిల్లాలో ఓటర్ల సంఖ్య 31,08,068కి చేరింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 25,24,951 మంది ఓటర్లున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038